# వైభవంగా వల్మీడి రాములవారి కల్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- మహా అన్నదానం నిర్వహించిన హనుమాండ్ల ట్రస్ట్



**శెనార్తి మీడియా, పాలకుర్తి (వల్మీడి) :**

వాల్మీకి తపస్సు చేసిన పవిత్ర భూమి వల్మీడి గుట్టపై కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మరో భద్రాద్రిగా పేరొందిన వల్మీడిలో వేలాది మంది భక్తులు ఉదయం నుంచే తరలివచ్చి, దేవా లయ క్యూలైన్లలో బారులు తీరారు. హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 10 వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, వల్మీడిని పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ పాడి పంటలు బాగా పండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు. కళ్యాణ మహోత్సవానికి అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. స్థానిక నాయకులు, భక్తులు హాజరయ్యారు.





# సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు





**నిజామాబాద్, ఏప్రిల్ 6:**

ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్దుల గుట్ట పైన శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో సతి సమేతంగా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్, పాల్గొన్నారు. అనంతరం శివాలయంలో నవనాథ సిద్దేశ్వరుణికి సతి సమేతంగా అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం నవనాథ సిద్దిలగుట్ట. ఇంతటి పుణ్యక్షేత్రానికి పర్యాటకశాఖ గుర్తించింది. నిజామాబాద్ జిల్లాలోని మూడు దేవాలయాలను గుర్తించడం జరిగిందన్నారు రానున్న రోజులలో పర్యాటక శాఖ నుండి, ప్రభుత్వం ద్వారా రానున్న రోజులలో ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, కౌన్సిలర్లు రవి గౌడ్, మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయినాథ్ గౌడ్, సిద్దలగుట్ట ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

- సింగరేణి యాజమాన్యంపై బీఎంఎస్ ఫైర్
- డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేత



**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

సింగరేణి సంస్థలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను వెంటనే ప్రకటించాలంటూ బీఎంఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. రామగుండం పర్యటనలో ఉన్న సింగరేణి డైరెక్టర్ (పీపీ అండ్ పీఏడబ్ల్యూ) వెంకటేశ్వర్లుకు బీఎంఎస్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ.. శ్రీరాంపూర్ ఏరియాలో గత నాలుగేళ్లుగా ఫ్యాన్ ఆపరేటర్లు, బిట్ శార్పనర్లు తదితర విభాగాలలో కార్మికులు యాక్టింగ్ లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఖాళీలను ప్రకటించకుండా, పదోన్నతులను వాయిదా వేస్తూ యాజమాన్యం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తోందని ఆరోపించారు. సింగరేణి సంస్థలో పారదర్శకంగా పదోన్నతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికుల సమస్యలు విన్న డైరెక్టర్ ఈ మేరకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు.

గైర్హాజరు కార్మికులపై వేధింపులు అనుచితం.. వివిధ అనివార్య కారణాలతో విధులకు హాజరు కాలేకపోతున్న కార్మికులను విచారణల పేరుతో వేధించడం, ఉద్యోగాల నుంచి తొలగించడం సింగరేణి యాజమాన్యానికి తగదు అని బీఎంఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి సత్తయ్య విమర్శించారు. అనారోగ్యంతో బాధపడే కార్మికులకు అండగా ఉండాల్సిన యాజమాన్యం, ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అలాంటి ఉద్యోగులను తిరిగి పునరుద్ధరించాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రాగం రాజేందర్, నాయకులు తిరునహరి కిరణ్ కుమార్, బుర్ర అరుణ్ కుమార్, ఆషాడపు రమేష్, చల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలుపై హరీష్ రావు సమీక్ష

**సిద్దిపేట, ఏప్రిల్ 6 :** సిద్దిపేట నియోజకవర్గం లో వడ్ల కొనుగులు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు. క్యాంపు కార్యాలయం సాయంత్రం ఐకేపీ అధికారుల తో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఐకేపీ వద్ద రైతు లకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు పడి ధాన్యం తడిచే అవకాశం ఉందని ధాన్యం తడవకుండా టార్పా లిన్ కవర్లు ఏర్పాటు చేయాలని, గన్ని బ్యాగ్స్, ప్యాడి క్లినర్స్, తూకం కంటలు అందుబాటులో ఉంచాలని చెప్పారు.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడాలన్నారు.

# రోడ్డుపై న్యూసెన్స్ చేసిన యువకులపై కేసు

- తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్

**నిజామాబాద్, ఏప్రిల్ 6:** ప్రధాన రోడ్డుపై స్నేహితుని పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తూ న్యూసెన్స్ చేసిన యువకులపై కేసు నమోదు చేయడమే కాకుండా తల్లి దండ్రులను కు కౌన్సెలింగ్ నిర్వహించిన ఎస్సై.... వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డి లో శనివారం రాత్రి స్నేహితుని పుట్టిన రోజు జరుపుకుంటూ రోడ్డు పై బైక్ పెట్టీ బైక్ పై కేక్ ఉంచి, వాహనదారులకు, పాదచారుల కు ఇబ్బంది కలిగేవిధంగా న్యూసెన్స్ సృష్టించిన యువకులను రాత్రి అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ. బొజ్జ మహేష్ తెలిపారు. వారి పై న్యూసెన్స్ కేసు నమోదు చేశామన్నారు. ఆదివారం ఉదయం యువకుల తల్లి తండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా రోడ్లపై పుట్టిన రోజు వేడుకల పేరు తో న్యూసెన్స్ చెస్తే చర్యలు తప్పవున్నారు.





# దిలావర్‌పూర్‌లో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

**సామూహిక వ్రతాలు.. భక్తులకు మహాప్రసాదం పంపిణీ**

**శెనార్తి మీడియా, గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దిలా వర్ పూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం, మహాప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. దిలావర్‌పూర్ ఆలయం మహిమాన్వితమైనదిగా పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు భక్తులకు ఆధ్యాత్మికంగా ఉత్సాహం కలిగిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, జిల్లా కబడ్డీ సంఘ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కైలాస ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**లయన్స్ క్లబ్, ఐవీఎఫ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**



**శెనార్తి మీడియా, మర్కుక్**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ జన్మదినం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో సేవా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం (బ్రెడ్) పంపిణీ చేశారు. అనంతరం ఇందిరా పార్క్ చౌరస్తాలో ఐవీఎఫ్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఐవీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ , లయన్ గుడాల రాధాకృష్ణ, అయిత సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, దొంతుల సత్యనారాయణ, కొమరవెల్లి ప్రవీణ్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, కైలాస ప్రశాంత్, నోముల మహేందర్, దూబకుంట ప్రభాకర్, ఉప్పల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్నాల రవి దంపతులకు ఎమ్మెల్యే యశస్వీని రెడ్డి ఆశీస్సులు



**శెనార్తి మీడియా, దేవరుప్పల :**

దేవరుప్పుల మండలానికి చెందిన కోల్కొండ గ్రామంలో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుర్నాల రవి, ఆయన సతీమణి అరుణ పెళ్లిరోజు సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డిని కుటుంబ సమేతంగా కలిశారు. వారిద్దరూ ఆశీర్వాదం తీసుకున్నారు.

# పీసీసీ అధ్యక్షుడికి ఘన స్వాగతం

**నిజామాబాద్, ఏప్రిల్6 :**

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారి ఆర్మూర్ వచ్చిన సందర్భంగా ఆయనకు ఆర్మూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు ఎఎంసి ఛైర్మన్ సాయి బాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

